బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్.

# ముందు మాట

నిస్సందేహంగా సమస్త స్తోత్రములు అల్లాహ్ కొరకే, మేము ఆయననే స్తుతిస్తున్నాము, ఆయననే సహాయం అర్థిస్తున్నాము. ఆయనను మాత్రమే క్షమాభిక్ష కోరుచున్నాము. మాకు మేము కల్గించుకునే కీడులనుండియూ, మా కర్మల చెడులనుండియూ మేము అల్లాహ్ శరణు కోరుచున్నాము.

అల్లాహ్ సన్మార్గం చూపినవారిని ఎవరూ మార్గభ్రషులను చేయలేరు. ఆయన ఎవరినైతే మార్గభ్రష్టులను చేస్తాడో వారిని ఎవరూ సన్మార్గంపై నడిపింపలేరు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని సాక్ష్యమిస్తున్నాను, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్ ఆయనపై ఆయన కుటుంబీకులపై, ఆయన అనుచరులపై అలాగే ఖయామత్ వరకు ఉత్తమ రీతిలో ఆయనను అనుసరించిన వారందరిపై చాలా చాలా కారుణ్యం, శాంతి కురిపించుగాక!

ఈ చిరు పుస్తకం “అద్దిక్ర్ వద్దుఆ వల్ ఇలాజ్ బిర్రుఖా మినల్ కితాబి వస్సున్నహ్” అను నా పుస్తకం యొక్క సంక్షిప్త రూపము ప్రయాణములో తోడుగా తీసుకు వెళ్ళుటకు వీలుగా ఉంటుంది.

ఇందులో నేను దుఆ యొక్క “మతన్” మట్టుకే ఉంచాలని నిర్ణయించుకున్నాను. అలాగే ఒకటి లేదా రెండు సూచికలు మాత్రమే మూలము నుండి పొందుపరిచాను. ఎవరైనా సహాబీ యొక్క వివరాలు తెలుసుకోగోరిన వారు నా అసలు పుస్తకాన్ని చూడగలరు.

నేను అల్లాహ్‌తో ఆయన పేర్లు మరియు గుణ విశేషాలతో వేడుకుంటున్నాను. ఈ నా కృషిని తన ప్రీతి కొరకు మాత్రమే ప్రత్యేకించు కొనుగాక, దీని ద్వారా నాకు జీవితంలోనూ మరియు మరణించిన తర్వాత కూడా లాభము చేకూర్చుగాక, అలాగే ఈ పుస్తకాన్ని పఠించువారికి, ప్రకాశకులకు, మరియు ప్రచురణలో సహాయ సహకారాలు అందించిన వారందరికీ లాభము చేకూర్చేదిగా చేయుగాక. నిశ్చయంగా అల్లాహ్ తఆలా ఆ అధికారము గలవాడు మరియు కార్యసాధకుడు.

వసల్లల్లాహు వసల్లమ అలా నబియ్యినా ముహమ్మదిన్ వ అలా ఆలిహీ వ అస్‌హాబిహీ వమన్ తబిఅహుమ్ ఇలా యౌమిద్దీన్.

**రచయిత**

సఫర్ 1409 హిజ్రీ